EXPRESS READ

# VPA launches EV charging stations

Visakhapatnam: Visakhapatnam Port Authority (VPA) inaugurated electric vehicle (EV) charging stations at its Administrative Office. Chairperson M Angamuthu launched the facility, featuring six charging points. Aligned with Harit Sagar guidelines, this initiative reinforces VPA's commitment to eco-friendly practices & reducing carbon emissions in port operations

ప్రజాశక్తి
బుధవారం 28 మే 2025
8 పేజీలు



విశాఖపట్నం




# విశాఖపట్నం పోర్టులో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

**ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ :** విశాఖపట్నం పోర్టు అథారిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్‌లో బుధవారం ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) ఛార్జింగ్ స్టేషన్లను పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్టు ఛైర్మన్ మాట్లాడుతూ రెండు డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు, రెండు ఏసీ ఛార్జింగ్ స్టేషన్లు (7 నుండి 22 కిలోవాట్ల శక్తితో) ఏర్పాటుచేసినట్లు చెప్పారు. వీటి ద్వారా ఒకేసారి ఆరు ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జ్ చేయవచ్చని తెలిపారు. పోర్టులో ఈవీ ఛార్జింగ్ సదుపాయాల ఏర్పాటుతో మంత్రిత్వ శాఖ రూపొందించిన హరితసాగర్ మార్గదర్శకాల్లో పేర్కొన్న లక్ష్యాలను పోర్టు సమర్ధవంతంగా సాధిస్తోందని పేర్కొన్నారు. సముద్ర రంగంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా భారత ప్రభుత్వం చేపట్టిన గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహానికి పోర్టు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పోర్ట్ కార్యదర్శి టి.వేణుగోపాల్ మాట్లాడుతూ, పోర్టులో గ్రీన్ ఎనర్జీ, సస్టైయినబుల్ ట్రాన్స్‌పోర్టు మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఇది కీలకమైన ముందడుగని పేర్కొన్నారు.


విశాలాంధ్ర

# విశాఖపట్నం పోర్ట్‌లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ప్రారంభం




విశాలాంధ్ర బ్యూరో–విశాఖపట్నం : విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో చైర్‌పర్సన్ డా.ఎం.అంగముత్తు ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్‌లో మంగళవారం ప్రారంభించారు. ఇది పోర్టులో గ్రీన్ ఎనర్జీ, సస్టైయినబుల్ ట్రాన్స్‌పోర్ట్ మౌలిక సదుపాయాల ఏర్పాటులో కీలకమైన ముందడుగుగా నిలుస్తోంది. రెండు డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు మరియు రెండు ఏసీ ఛార్జింగ్ స్టేషన్లు (7 నుండి 22 కిలోవాట్ల శక్తితో) ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఒకేసారి ఆరు ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జ్ చేయడం సాధ్యపడుతుంది. ఇది పర్యావరణ సహిత అంశాల కల్పనలో పోర్టు ఇస్తున్న ప్రాధాన్యతకు అద్దం పడుతోంది. పోర్టులో ఈవీ ఛార్జింగ్ సదుపాయాల ఏర్పాటుతో, మంత్రిత్వ శాఖ రూపొందించిన హరిత సాగర్ మార్గదర్శకాల్లో పేర్కొన్న లక్ష్యాలను పోర్ట్  సమర్ధవంతంగా సాధిస్తోంది. ఇది సముద్ర రంగంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా భారత ప్రభుత్వం చేపట్టిన గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహానికి వీపీపీఏ ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది. పోర్టు అన్ని విభాగాలలో పర్యావరణ పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతకు పర్యావరణ సహీత కార్యకలాపాలకు కట్టుబడి ఉందని ఈసందర్భంగా చైర్‌పర్సన్ అంగముత్తు పేర్కొన్నారు. పోర్ట్ కార్యదర్శి టి.వేణుగోపాల్ ఈ వివరాలను మీడియాకు విడుదల చేశారు.

# పోర్టులో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ప్రారంభం




విశాఖపట్నం,మే27(ఆంధ్రప్రభ): విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు చేతుల మీదుగా ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్‌లో మంగళవారం ప్రారంభించారు. ఇది పోర్టులో గ్రీన్ ఎనర్జీ, సస్టెయినబుల్ ట్రాన్స్‌పోర్టు మౌలిక సదుపాయాల ఏర్పాటులో కీలకమైన ముందడుగుగా నిలుస్తోందన్నారు. రెండు డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ల, రెండు ఏసీ ఛార్జింగ్ స్టేషన్లు (7 నుండి 22 కిలోవాట్ల శక్తితో) ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఒకేసారి ఆరు ఎలక్ట్రిక్ర్ వాహనాలను ఛార్జ్ చేయడం సాధ్యపడుతుంది. ఇది పర్యావరణ సహిత అంశాల కల్పనలో పోర్టు ఇస్తున్న ప్రాధాన్యతకు అద్దం పడుతోంది. పోర్టులో ఈవీ ఛార్జింగ్ సదుపాయాల ఏర్పాటుతో, మంత్రిత్వ శాఖ రూపొందించిన హరిత సాగర్ మార్గదర్శకాల్లో పేర్కొన్న లక్ష్యాలను పోర్ట్ సమర్ధవంతంగా సాధిస్తోంది. ఇది సముద్ర రంగంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా భారత ప్రభుత్వం చేపట్టిన గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహానికి వీవీపీఏ ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోందని, పోర్టు అన్ని విభాగాలలో పర్యావరణ పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతకు పర్యావరణ సహిత కార్యకలాపాలకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అంగముత్తు, పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ పేర్కొన్నారు.




# పోర్టులో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ప్రారంభం

**విశాఖపట్నం(ఎరుకన్యూస్):**విశాఖపట్నం పోర్ట్ అథారిటీ లో చైర్‌పర్సన్ డా. ఎం. అంగముత్తు ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్ లో ప్రారంభించారు. ఇది పోర్టులో గ్రీన్ ఎనర్జీ మరియు సస్టెయినబుల్ ట్రాన్స్‌పోర్ట్ మౌలిక సదుపాయాల ఏర్పాటులో కీలకమైన ముందడుగుగా నిలుస్తోంది. రెండు డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు మరియు రెండు ఏసీ ఛార్జింగ్ స్టేషన్లు (7 నుండి 22 కిలోవాట్ల శక్తితో) ఏర్పాటు చేశారు . వీటి ద్వారా ఒకేసారి ఆరు ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జ్ చేయడం సాధ్యపడుతుంది. ఇది పర్యావరణ సహిత అంశాల కల్పనలో పోర్టు ఇస్తున్న ప్రాధాన్యతకు అద్దం పడుతోంది. పోర్టులో ఈవీ ఛార్జింగ్

4వ పేజీలో..

# విశాఖ పోర్టులో ఈవీ చార్జింగ్ స్టేషన్ ప్రారంభం




పోర్టులో ఏర్పాటు చేసిన ఈవీ చార్జింగ్ స్టేషన్. (ఇన్‌సెట్లో ప్రారంభిస్తున్న చైర్మన్)

విశాఖపట్నం, మే 27 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టులో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) చార్జింగ్ స్టేషన్‌ను చైర్మన్ ఎం.అంగముత్తు మంగళవారం ప్రారంభించారు. రెండు డీసీ ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లు, రెండు ఏసీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వీటిద్వారా ఒకేసారి ఆరు ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ చేయవచ్చని ఆయన వెల్లడించారు. పోర్టులో పర్యావరణ అనుకూల సదుపాయాల కల్పనలో భాగంగా వీటిని ఏర్పాటు చేశామని సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు.

# ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ప్రారంభం

సదుపాయాల ఏర్పాటుతో, మంత్రిత్వ శాఖ రూపొందించిన హరిత సాగర్ మార్గదర్శకాల్లో పేర్కొన్న లక్ష్యాలను పోర్ట్ సమర్ధవంతంగా సాధిస్తోంది. ఇది సముద్ర రంగంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా భారత ప్రభుత్వం చేపట్టిన గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహానికి వీవీపీఏ ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది.పోర్టు అన్ని విభాగాలలో పర్యావరణ పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతకు పర్యావరణ సహీత కార్యకలాపాలకు ప కట్టుబడి ఉందని ఈ సందర్భంగా చైర్పర్సన్ అంగముత్తు పేర్కొన్నారు. పోర్టు కార్యదర్శి టి. వేణు గోపాల్ ఈ వివరాలను మీడియా కు విడుదల చేశారు.

EXPRESS READ

# VPA launches EV charging stations

Visakhapatnam: Visakhapatnam Port Authority (VPA) inaugurated electric vehicle (EV) charging stations at its Administrative Office. Chairperson M Angamuthu launched the facility, featuring six charging points. Aligned with Harit Sagar guidelines, this initiative reinforces VPA's commitment to eco-friendly practices & reducing carbon emissions in port operations